# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.05.05.2025.

## ధర్యాప్తు అధికారులకు ఫోరెన్సిక్ ఎవిడెన్స్ లను సేకరించడం, భద్రపరచడం మొదలగు అంశాలపై ప్రత్యేక నిపుణులచే వర్క్ షాప్

నేరం చేసిన నింధితులు ఎట్టి పరిస్థితులలో తప్పించుకోకూడదు అని నేరం చేసిన వారికి తప్పకుండా శిక్షపడేలా చూడాలి అంటే నేరస్థుడు నేరస్థలంలో వదిలిన భౌతిక సాక్ష్యాధారాలను సేకరించు విధానంపై మరియు ధర్యాప్తు చేయు విధానంలో అధునాతన టెక్నాలజీ సహాయంతో సాక్ష్యాలను సేకరించు విధానాలపై మంచి నైపుణ్యం కలిగి ఉండాలనే సదుద్దేశంతో రాష్ట్ర డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఫోరెన్సిక్ వీక్ ఆంధ్రపదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ఈ రోజు ఎన్.టి.ఆర్.జిల్లా ఇన్ చార్జ్ పోలీసు కమిషనర్ శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాటి ఐ.పి.ఎస్.గారి సూచనలతో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారి ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు పోలీసు కమిషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ప్రముఖ నిపుణులచే ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మ్యానేజ్మెంట్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఈ క్రమంలో నేర స్థలంలో నార్కోటిక్స్, మత్తుపధార్ధాలు, వివిధ రకాల విషాలను, (Toxicology), సైబర్ నేరాలు, ఆడియో వీడియో, వివిధ పత్రాలు, భౌతిక సాక్ష్యాధారాలు, డి.ఎన్.ఏ., రక్త నామూనాలు, మానవ అవయవాలకు సంబందించిన వాటిని ఏవిధంగా సేకరించాలి, ఏ విధంగా వాటిని ప్యాకింగ్ చేయాలి, ఏ విధంగా భద్రపరిచి ఏ విధమైన ప్రశ్నలతోకూడిన లెటర్ ఇవ్వాలి మొదలగు అంశాలపై ప్రముఖ నిపుణులైన అధ్యాపకులు ఆడిషనల్ డైరెక్టర్లు శ్రీ బి.ఫణిభూషణ్ గారు, శ్రీ ఎ.వంశీ కృష్ణ గారు, శ్రీ కె.ఎన్.స్వామి గారు, శ్రీ బి.శివ ప్రసాద్ గారు, శ్రీ ఎస్.వి.బాల సుబ్రమణ్యం గార్లు పైన తెలిపిన అంశాల గురించి

క్షుణ్ణంగా వివరించడంతోపాటు అధికారుల అడిగిన అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు, క్రైమ్ డి.సి.పి. శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, క్రైమ్ ఏ.డి.సి.పి.శ్రీ ఎం.రాజారావు గారు, ప్రముఖ నిపుణులైన అధ్యాపకులు అస్సిస్టెంట్ డైరెక్టర్లు శ్రీ బి.ఫణిభూషణ్ గారు, శ్రీ ఎ.వంశీ కృష్ణ గారు, శ్రీ కె.ఎన్.స్వామి గారు, శ్రీ బి.శివ ప్రసాద్ గారు, శ్రీ ఎస్.వి.బాల సుబ్రమణ్యం గార్లు, అస్సిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ శ్రీ బి.కృష్ణ కిశోర్ గారు, శ్రీమతి వి.ఎల్.వి.హిమబిందు గారు, శ్రీ ఏం.డి.సిద్ధిక్ అహ్మద్ గారు, డాక్టర్లు డా. బి.అవినాష్ గారు, డా. రాజ్ కుమార్ గారు, డా. జయప్రకాష్ గారు, డా. జె తనుజా గారు, డా. నిహిత గారు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

* * *